పశువులలో లంపీస్కిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కొమరబండ, తమ్మరబండపాలెం గ్రామాల్లో గురువారం పశువుల లంపీస్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు మండల పశు వైద్యాధికారి నాగేంద్రబాబు తెలిపారు. పశువులలో లంపీస్కిన్ వ్యాధి కాప్రి ఫాక్స్ జాతికి చెందిన వైరస్ వల్ల కలుగుతుందని, ఈ వ్యాధి బారిన పడిన పశువుల లాలాజలం, ముక్కు, కంటి నుండి కారే ద్రవాలు, కలుషితమైన ఆహారం, వీటిపై వాలే దోమలు, ఈగలు అక్కడి నుండి వైరస్‌ను ఇతర పశువులకు వ్యాపింపజేస్తాయని తెలిపారు. ఈ వైరస్ సోకిన పశువుల్లో జ్వరం రావడం, పాల దిగుబడి తగ్గడం, పశువులకు ఆకలి లేకపోవడం, నోట్లో నుండి సొల్లు కారడం, ఉపరితల శోషరస గ్రంధులు, వాయడం, వ్యాధి సోకిన 48 గంటల్లోగా శరీరంపై బొబ్బలు, దద్దుర్లు మొదలు కావడం, తల, మెడ, పొదుగు, జననేంద్రియాలపై అవి కనిపిస్తాయన్నారు. ఈ గడ్డలను తాకినప్పుడు పశువులకు నొప్పి కలుగుతుందన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండి ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యాధికారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పి. వెంకటేశ్వరరావు, వీఎల్‌వోఖాన్, జెవివో సాయికృష్ణ, శరత్, రైతులు లింగయ్య, నాగేశ్వరరావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలంలో అధికారులు మౌళిక సదుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు వెలిదె పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గణపవరం గ్రామంలో 429 సర్వే నెంబర్‌లో గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు ఇండ్లు నిర్మించుకోమని ఇచ్చిన స్థలంలో మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించలేదన్నారు. ఆ స్థలంలో మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోటయ్య, సైదమ్మ, సత్యవతి, అలివేలు, సంతోష్, మరియమ్మ, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణ తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక పునరుత్తేజానికి, ధృడత్వానికి అంగన్‌వాడీలే పునాధులని, తెలంగాణ ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శంగా రూపుదిద్దుకుని పిల్లల ఎదుగుదలకు, విద్యాభ్యాసనకు దోహదపడుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు మాతా శిశు సంరక్షణ ధ్యేయంగా పోషణ అభియాన్ కార్యక్రమంలో పౌష్టికాహారం అందించడమే కాకుండా కుటుంబ పెద్దగా గర్భిణీలకు సీమంతం నిర్వహించి ఆశీర్వదించడం దేశ చరిత్రలో ఒక్క కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఎవరూ చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌లకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, సర్పంచ్ అలివేలు మంగమ్మ, సీడీపీవో విజయ చంద్రిక, సూపర్‌వైజర్ శివకుమారి, మంగ, ఫరీద్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరెల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా ప్రతి ఆడపడుచుకు పుట్టింటి కానుకగా ఇస్తున్నటువంటి చీరెలను ప్రతి ఇంటికి చేరేట్లు ఏర్పాట్లు చేయాలని, పట్టణంలోని ప్రతి రేషన్ దుకాణం వద్ద పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి బతుకమ్మ చీరెలు అందేలా అధికారులు దగ్గర ఉండి ఏర్పాట్లు చూసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని వార్డులలో కౌన్సిలర్ల పర్యవేక్షణలో పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ పేరు తొలగింపు అభ్యంతరకరం

మునగాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్‌టిఆర్ పేరును తొలగించడం అమానుషమని సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్చడం అభ్యంతరకరంగా ఉందని, వైద్య కళాశాలలన్నింటిని ఒకే గొడుకు కిందకు తెచ్చి దేశంలోనే తొలిసారిగా వైద్య విశ్వవిద్యాలయం నెలకొల్పిన ఎన్‌టిఆర్ పేరును తొలగించడమంటే తెలుగు జాతిని అవమానించినట్లేనన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్‌టిఆర్ పేరు తొలగించడం దుశ్చర్య అని, బిసిలకు రాజ్యాధికారం కల్పించిన మహానుభావుడు ఎన్‌టిఆర్ పేరు తొలగించడం ద్వారా రాష్ట్రం మొత్తం సిగ్గుపడేలా సిఎం జగన్ వ్యవహరించారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పి భేషరతుగా ఎన్‌టిఆర్ పేరును కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల వెంకటసైదులు, అల్లి చిన్నరామయ్య, పుల్లూరి ఆదినారాయణ, బారి లక్ష్మయ్య, బొమ్మ అంజయ్య, పానుగుల లింగయ్య, రేవూరి బాబు, అల్లి చిన్నా, కారంగుల పుల్లయ్య, వీరబోయిన వెంకన్న, పచ్చిపాల వెంకన్న, వీరబోయిన అక్కులు, బొమ్మ సైదులు, షేక్ లతీఫ్, చాంద్, అజీజ్‌మియా, మురళి, మణికంత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కెవైసి ధరఖాస్తుల స్వీకరణ

మునగాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి గ్రామాల్లో గురువారం రైతుల వద్ద నుండి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథక ఈ కెవైసి ధరఖాస్తులను మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రైతులంతా ఈ కెవైసి చేయించుకోవాలని లేని పక్షంలో రైతుల ఖాతాల్లో నగదు జమ కాదన్నారు. ఇప్పటి వరకు ఈ కెవైసి చేయని రైతులు తక్షణమే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

25న రజక విద్యార్థులకు ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం

మునగాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త ఈ నెల 25న కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ రజక విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రజక ఉద్యోగ సమాఖ్య అధ్యక్షుడు పొనుగోటి కోటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి అత్యధిక జిపిఎ సాధించిన రజక పేద విద్యార్థులకు ఉద్యోగ సమాఖ్య ఆధ్వర్యంలో అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక ఉద్యోగులు, వృత్తిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిరుపేదల జీవితాలకు భరోసా ఇస్తున్న ఆసరా పెన్షన్లు

చిలుకూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆసరా పెన్షన్ పథకం ద్వారా వృద్ధుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన 1260 మంది నూతన ఆసరా పెన్షన్ లబ్దిదారులకు గుర్తింపు కార్డులను కెఎస్ ఫంక్షన్ హాల్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల జీవితాలకు భరోసా ఇస్తున్న ఆసరా ఫించన్లని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కళ్లల్లో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ. 12 వేల కోట్లు ఫించన్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల సంఖ్య 50 లక్షలకు చేరిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పెన్షన్లు ఇస్తున్న దాఖలాలు లేవన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్లు ఇస్తామని స్పష్టం చేశారు. వృద్ధాప్య పెన్షన్ వయస్సు 65 నుండి 57 సంవత్సరాలకు కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 10 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు తలెఇపారు. మేళతాళాలు, కోలాట నృత్యాలతో బతుకమ్మలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, బేతవోలు పిఎసిఎస్ చైర్మన్ సైదులు, వైస్ చైర్మన్ జానకిరామాచారి, మాజీ సర్పంచ్ తాళ్లూరు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌గౌడ్, డైరెక్టర్ ప్రసాద్, మాజీ జడ్పీటీసి భట్టు శివాజినాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, అనంత శ్రీనివాస్, యాగ్గది రామారావు, బసవయ్య, వెంకన్న, వీరేపల్లి ఉపేందర్‌రావు, గన్నా అశోక్, సత్యనారాయణరెడ్డి, పాషా, రాంబాబు, శంకర్, రెమిడాల వెంకటి, అధ్యక్షులు గోపి, నెమ్మాది రవి, అచ్చయ్య, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

అనంతగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 29న ఆత్మకూరు మండలంలోని నెమ్మికల్‌లో జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయాలని గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో గురువారం మండల కల్లు గీత కార్మిక సంఘం నాయకులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కల్లు గీత కార్మికుల హక్కుల సాధనకై అనేక ఉద్యమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కల్లు అమ్ముకుంటూ జీవనాధారం కొనసాగించే గీత కార్మికుడికి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయుట, ఎక్స్‌గ్రేషియా పెంపు, ప్రభుత్వ సభ్యత్వ గుర్తింపు కార్డులు, వృత్తి పన్ను రద్దు చేయుటతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారకంగా నిర్వహించాలని వంటి అనేక డిమాండ్లతో పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. ఈ పోరాటంలో ప్రతి గీత కార్మికుడు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టపల్లి సైదులు, బెల్లంకొండ నాగేంద్ర ధనమూర్తి, మట్టపల్లి నారాయణ, సురభి గురవయ్య, జెర్రిపోతుల నాగేశ్వరరావు, మట్టపల్లి రామకోటయ్య, మామిడి వెంకటేశ్వర్లు, ఉయ్యాల కాశయ్య, మట్టపల్లి వెంకటయ్య, మట్టపల్లి సిద్దయ్య, గుండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే మార్గదర్శకులు

శాలిగౌరారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని జడ్పీటీసి ఎర్ర రణీల అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం. వెంకటాచారి, ఎం. యాదయ్య, వీరాచారి, సత్యనారాయణ, ఎ. అంజయ్య, జగదీష్‌బాబులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి వెంకటాచారి, సభ్యులు చామల మహేందర్‌రెడ్డి, మారం వేణుగోపాల్‌రెడ్డి, ఇతర సభ్యులు నిమ్మల ఆంజనేయులు, వెంకటరామశర్మ, శ్రీనివాస్, భిక్షం, రామలింగశర్మ, భీష్మాచారి, కరుణాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

శాలిగౌరారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గర్భిణీలు పోషకాహారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని నకిరేకల్ సిడిపివో అస్రా అంజుమ్ అన్నారు. గురువారం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కెజిబివిలో విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్‌తో కలిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌర వీరయ్య, సూపర్‌వైజర్ జ్యోతి, ప్రేమ్‌సాగర్, స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, విదా ర్థినిలు పాల్గొన్నారు.

జిపి కార్మికులకు పిఆర్‌సి ప్రకారం వేతనాలు పెంచాలి

మునుగోడు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులందరికీ పిఆర్‌సి సిఫారసులకనుగుణంగా ఇచ్చిన జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని, కార్మికులకు గుదిబండగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ చలిచీమల శంకరయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయితీ కార్మికులు పారిశుద్యం, నర్సరీ, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూలు, ఆఫీస్ నిర్వహణ తదితర కేటగిరిలలో ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని, వీరి పట్ల మాత్రం ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె ప్రగతి డంపింగ్ యార్డు తదితర కార్యక్రమాల్లో జిపి కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిటీ సిఫారసుల ప్రకారం జీవో నెంబర్ 60 ఇచ్చిందని, దీనికనుగుణంగా కేటగిరిల వారీగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాల పెంపు ప్రకటన చేయకపోతే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ యాసరాణి శ్రీనివాస్, మండల నాయకులు వరికుప్పల ముత్యాలు, యూనియన్ నాయకులు రెడ్డిమల్ల యాదగిరి, కంభంపాటి లక్ష్మయ్య, రావిరాల శ్రీనివాస్, ఎర్రగోని లింగయ్య, అండాలు, పెద్దమ్మ, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు టిఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం

మునుగోడు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్, ఆదేశానుసారం నేడు మండల టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం, వనభోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

గోపాలమిత్రలకు పిఆర్‌సిని అమలు చేయాలి

మర్రిగూడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గోపాలమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు 30 శాతం పిఆర్‌సిని అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డికి మండలంలోని గోపాలమిత్రలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పశు వైద్యశాఖలో గోపాలమిత్రలుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారికి ఓఎస్, విఎ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పశుగణాభివృద్ధి సంస్థలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు అనుమతినివ్వాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చక్రపాణి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల సురేష్, వెంకటేష్, నరేష్, సహదేవ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

గీత కార్మికులకు వయస్సుతో నిమిత్తంలేకుండా రూ.5000 పెన్షన్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గీత కార్మికులు ప్రమాదం అని తెలిసినా కుటుంబ పోషణ కోసం వృత్తి నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. వృత్తిలో భాగంగా మృతిచెందిన, గాయపడిన కార్మికులను తక్షణమే ఎక్స్‌గ్రేషియాలు షరతులు లేకుండా మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, మండల శాఖ అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జయరాములు గౌడ్, నాయకులు గడ్డం దశరథ, కల్లుగీత కార్మిక సంఘం నూతన అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి పర్కాల అంజయ్య, కోశాధికారి పంజాల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా లోడి ఆనంద్, పల్సం రాజు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తండ శ్రీశైలం, లగ్గాని రమేష్, మండలంలోని గీత కార్మికుల పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన మారబోయిన కుమార్ ఆనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ తరపున రూ.5000 సర్పంచ్ జన్నయికొడె నగేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డిలు, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డిలు అందజేశారు.

నేతన్న విగ్రహ ఏర్పాటుకు విరాళాల సేకరణ

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

చేనేతకు ప్రపంచక్యాతీగాంచిన పోచంపల్లి పురపాలక కేంద్రంలో నేతన కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం పద్మశాలి మహాజన సంఘం ఆద్వర్యంలో గురువారం పురపాలక కేంద్రంలోని భద్రావతి, మాధవనగర్ కాలనీల్లో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, కార్యవర్గం కర్ణాటి పాండు, బోగ నర్సింహ, అంకం మురళి, భారత బాలరత్నం, కడవేరు చంద్రమౌళి, సంగెం చంద్రయ్య, గంజి అంజయ్య, వనం మల్లేశ్, గుండు పాండు, తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, కర్ణాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రానికి మాట్ పంపిణి

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

పురపాలక కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీ అంగన్‌వాడి కేంద్రానికి గురువారం తడక వెంకటేశం జన్మదిన సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సూరెపల్లి రాం ఆద్వర్యంలో అంగన్‌వాడి కేంద్రానికి ఫ్యాన్, రెండు మ్యాట్‌లు విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి పిసిఓడి స్వరాజ్యం, ఆశ వర్కర్ సువర్ణ, ఉపాధ్యాయురాలు శోభ, గణేష్, శ్రీను, సుధాకర్, వేణు, సాయి, నరేష్, కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజి వారోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :

కొండా లక్ష్మణ్ బాపూజి 107 జయంతి వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు కబడ్డి పోటీలు నిర్వహించగా ఫైనల్‌సలో జెడ్పి హెచ్ఎస్ పోచంపల్లి ప్రథమ స్థానంలో నిలవగా సరస్వతీ విద్యామందిర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానంలో గెలుపొందింది. శుక్రవారం విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎల్‌బి ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ రాపోలు జ్ఞానేశ్వర్, గణేష్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 22:

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన అనుముల మండలం పాలెం గ్రామంలోని ఎంపీపీ ఎల్‌లో ఎస్టీఈ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కన్నెబోయిన వెంకన్నకు పాఠశాలలో గురువారం శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయులను ప్రోత్సహించడం, గౌరవించడం వెంకన్నకు రావడం వారి కృషికి గుర్తింపు ఫలితం అన్నారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో పని చేసినందుకు మా కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు రావడం అనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎపన సీనియర్ నాయకులు వెంకట్‌రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, పూర్వ అధ్యక్షులు వీరాసింగ్, దాసరి వెంకన్న, మల్లీఖార్జున్, పీఆర్‌సీ శ్రీను, ఉపాధ్యాయులు సోమవాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని 6వ వార్డుకు చెందిన షేక్ షఫీ కుటుంబానికి 50కిలో బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేసి తమ దాతృత్వం చాటారు సాంస్థానిక కౌన్సిలర్ సాధినేని ప్రవంతిశ్రీనివాస్‌రావు. వివరాలోకి వెళ్లితే..షేక్ షఫీ ఇటీవల గుండె అపరేషన్ చేయించుకోవడంతో అయన కుటుంబాన్